నమస్తే తెలంగాణ | DISTRICT SUPPLEMENT

# వరంగల్ హనుమకొండ

శుక్రవారం 1 డిసెంబర్ 2023 | FRIDAY, DECEMBER 1, 2023 | WARANGAL HANUMAKONDA | పేజీలు PAGES : 12




కాశీబుగ్గలోని లోటస్ స్కూల్లో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రంలో బారులుదీరిన ఓటర్లు



హనుమకొండలోని పోలింగ్ కేంద్రంలో ఓటు హక్కు వినియోగించుకోవడానికి క్యూలో ఉన్న మహిళా ఓటర్లు





# పోలింగ్ ప్రశాంతం

పోలింగ్ శాతం

| | |
|---|---|
| వరంగల్ జిల్లాలో | 80.70 |
| హనుమకొండ జిల్లాలో | 66.38 |

**అత్యధికంగా నర్సంపేటలో 87.89 శాతం.. పరకాలలో 83.76, వర్ధన్నపేటలో 80.22 శాతం**



న్యూశాయంపేట ప్రభుత్వ స్కూల్‌లోని పోలింగ్ కేంద్రంలో క్యూలో ఓటర్లు



- ఉత్సాహంగా ఓటు హక్కు వినియోగించుకున్న ఓటర్లు
- మందకొడిగా ప్రారంభమై ఊపందుకున్న పోలింగ్
- కొన్ని చోట్ల మొరాయించిన ఈవీఎంలు
- పోలింగ్ కేంద్రాల వద్ద పటిష్ట భద్రత
- ఓటు వేసిన మంత్రి ఎర్రబెల్లి, మండలి డిప్యూటీ చైర్మన్ బండా, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీ, మేయర్
- ఓటింగ్ సరళిని పరిశీలించిన కలెక్టర్లు ప్రావీణ్య, సిక్తా పట్నాయక్
- బందోబస్తును పర్యవేక్షించిన సీపీ అంబర్ కిశోర్ ఝూ
- రిసెప్షన్ సెంటర్లకు చేరుకున్న ఈవీఎంలు.. 3న ఓట్ల లెక్కింపు

అసెంబ్లీ ఎన్నికల పోలింగ్ ప్రశాంతంగా ముగిసింది. వరంగల్ జిల్లాలో 80.70. హనుమకొండ జిల్లాలో 66.38 శాతం పోలింగ్ నమోదైంది. అత్యధికంగా నర్సంపేటలో 87.89 శాతం, పరకాలలో 83.76, వర్ధన్నపేటలో 80.22 శాతం ఓట్లు పోలయ్యాయి. ఉదయం మందకొడిగా ప్రారంభమైన పోలింగ్ తర్వాత ఊపందుకున్నది. కొత్త ఓటర్లు ఉత్సాహంగా తమ ఓటు హక్కు వినియోగించుకున్నారు. మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు, చీఫ్ విప్ దాస్యం వినయ్‌భాస్కర్, మండలి డిప్యూటీ చైర్మన్ బండా ప్రకాశ్, ఎమ్మెల్సీలు పోచంపల్లి శ్రీనివాస్‌రెడ్డి, బస్వరాజు సారయ్య, కడియం శ్రీహరి, ఎమ్మెల్యేలు అరూరి రమేశ్, నన్నపునేని నరేందర్, చల్లా ధర్మారెడ్డి, పెద్ది సుదర్శన్‌రెడ్డి, మేయర్ గుండు సుధారాణి, జిల్లా ఎన్నికల అధికారులు ఉదయమే తమ ఓటు హక్కు వినియోగించుకుని ఓటర్లలో ఉత్సాహం నింపారు. కొన్ని చోట్ల ఈవీఎంలు మొరాయించగా, వెంటనే సిబ్బంది సరిచేసి పోలింగ్‌ను కొనసాగించారు. ఓటింగ్ సెంటర్ల వద్ద పోలీసులు 144సెక్షన్ అమలు చేశారు. పలు కేంద్రాలను వరంగల్ సీపీ అంబర్ కిశోర్ ఝూ పరిశీలించి, భద్రతా అంశాలపై సిబ్బందికి సూచనలు చేశారు. ఓటింగ్ సరళిని రెండు జిల్లాల ఎన్నికల అధికారులు ప్రావీణ్య, సిక్తా పట్నాయక్ వెబ్‌కాస్టింగ్ ద్వారా పరిశీలించారు. పోలింగ్ అనంతరం ఈవీఎంలను పటిష్ట భద్రత నడుమ రిసెప్షన్ సెంటర్లకు తరలించారు.

- వరంగల్ (నమస్తేతెలంగాణ)/హనుమకొండ, నవంబర్ 30

## సీఐ ఓవరాక్షన్

- కుడా చైర్మన్ కార్యాలయంపై రిజర్వ్ ఇన్‌స్పెక్టర్ దాడి
- ప్రశ్నించిన చైర్మన్ డ్రైవర్‌ను చితకబాదిన ఉదయ్‌భాస్కర్

2లో



బీఆర్‌ఎస్ కార్యకర్తలను కొడుతున్న సీఐ ఉదయ్‌భాస్కర్



హనుమకొండలోని మర్కజీ స్కూల్‌లో పోలింగ్ కేంద్రాన్ని పరిశీలిస్తున్న సీపీ అంబర్‌కిశోర్‌ఝూ